## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను



అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 193 | సోమవారం | 13-04- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 193 | Monday | 13-04- 2026 | Price: ₹3/- | Pages: 8 |


# చర్చలు ఫెయిల్

## అమెరికా - ఇరాన్ మధ్య కుదరని శాంతి ఒప్పందాలు



### పట్టువీడని ఇరుదేశాలు
### భవిష్యత్ పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ

**ఇస్లామాబాద్, ఏప్రిల్12:**

పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన సుదీర్ఘ శాంతి చర్చలు విఫలమయ్యాయి. పాకిస్థాన్ లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ స్పీకర్ ఘాలిబాఫ్ బృందాల మధ్య 21 గంటల పాటు చర్చలు జరిగాయి. అయితే, ఎలాంటి ఒప్పందం కుదరకుండానే అర్థాంతరంగా ముగిశాయి. పశ్చిమాసియాలో అమలవుతున్న రెండు వారాల కాల్పుల విరమణ గడువు ముగియడానికి ముందు చోటుచేసుకున్న ఈ పరిణామంతో ఇకముందు ఏం జరగనుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. చర్చల సందర్భంగా తమపై విధించిన ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని ఇరాన్ పట్టుబట్టగా, హర్మూజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత రవాణాకు హామీ ఇవ్వడంతో పాటు చైనా నుంచి ఆయుధాలు తీసుకోవడం ఆపాలని అమెరికా షరతు విధించింది. తమ తమ డిమాండ్ల విషయంలో రెండు దేశాలు వెనక్కి తగ్గకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. శాంతి ప్రయత్నాలు బెడిసికొట్టడంతో ఇప్పుడు అందరి దృష్టి కాల్పుల విరమణ తర్వాత పశ్చిమాసియాలో జరగబోయే పరిణామాలపైనే కేంద్రీకృతమై ఉంది. కాల్పుల విరమణ ముగిసిన వెంటనే మళ్లీ యుద్ధం ప్రారంభం కావడం. ఇప్పటికే ఇరాన్ తన క్షిపణులను సిద్ధం చేసుకుందన్న సమాచారంతో అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఇది ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉంది. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని దిగ్బంధించడం. ఇది ఇరాన్ చేతిలో ఉన్న శక్తిమంతమైన అస్త్రం. దీనిని ప్రయోగిస్తే అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగిపోతాయి. చైనా వంటి దేశాలు ఇరాన్‌కు బహిరంగంగా సైనిక మద్దతు పలకడం. ఈ పరిణామాలు అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.



# ఆశా భోస్లే అస్తమయం

### దివికేగిన దిగ్గజ గాయని
### నేడు ముంబైలో అంత్యక్రియలు

**ముంబై, ఏప్రిల్12:**

సుప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే తీవ్ర అస్వస్థతతో కన్నుమూశారు. శనివారం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆశా భోంస్లే.. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. శనివారం తీవ్రమైన నీరసం, ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు ఐసీయూకి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం దక్కలేదు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు లోయర్ పారెల్‌లోని ఆమె నివాసంలో అభిమానులు, ప్రజల సందర్శనార్థం భౌతిక కాయాన్ని ఉంచుతారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు శివాజీ పార్క్ శ్మశానవాటికలో అంతిమ సంస్కారాలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. దిగ్గజ గాయని లతా మంగేష్కర్ కు ఆశా భోంస్లే స్వయానా సోదరి. బ్రిటీష్ ఇండియాలోని సాంగ్లీ స్టేట్ లో 1933 సెప్టెంబర్ 8న జన్మించారు. 1943లో ఆమె తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో 20కి పైగా భాషల్లో 12వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (2011)లో స్థానం సంపాదించారు. తెలుగులో కూడా ఆమె పాడిన ఎన్నో పాటలు విశేష ప్రజాదరణ పొందాయి. ఆమె మరణం భారత సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆమె అంత్యక్రియలను ముంబైలో పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర మంత్రి అశీష్ షెలార్ ప్రకటించారు. ఆశా భోస్లే మరణంతో ఒక శకం ముగిసిందని, ఆమె సంగీతం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు ఆనందాన్ని పంచిందని ఆయన అన్నారు. ఆమె మృతి పట్ల దేశవ్యాప్తంగా సంగీత, సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



# బీఆర్ఎస్.. మళ్లీ టీఆర్ఎస్

### తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చేందుకు పరిశీలిస్తున్నాం
### మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
### లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగుతాం


**హైదరబాద్, ఏప్రిల్12 (క్విక్ టుడే న్యూస్):**

రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తులు పెట్టుకోబోమని, ఒంటరిగానే పోటీ చేస్తామని, అయితే బీఆర్ఎస్ పార్టీ పేరును తిరిగి టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి)గా మార్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో జరిగిన ఓ కార్యక్రమం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కొన్ని పొరపాట్లు చేసిందని కేటీఆర్ అంగీకరించారు. ఈ తప్పుల కారణంగా ప్రజలకు, పార్టీ నాయకులకు మధ్య కొంత దూరం పెరిగిందని, దీనిపై తాము పూర్తిస్థాయిలో అధ్యయనం చేశామని తెలిపారు. గుర్తించిన లోపాలను సరిదిద్దుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 179కి, పార్లమెంట్ స్థానాలు 28కి పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

### ఫస్టియర్ లో మేడ్చల్ అగ్రస్థానం
### రాజన్న సిరిసిల్ల జిల్లా చివరి స్థానం

**హైదరాబాద్, ఏప్రిల్12 (క్విక్ టుడే న్యూస్):**



ఇంటర్మీడియట్ 2026 ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు ఆదివారం ఇంటర్ బోర్డ్ కార్యాలయంలో ప్రభుత్వ పబ్లిక్ అఫైర్స్ అడ్వైజర్ కె. కేశవ రావు, విద్యాశాఖ సెక్రటరీ, బోర్డు వైస్ చైర్‌పర్సన్ యోగితా రానా ఇంటర్ ఫలితాలు విడుదల చేశారు. బాలికలే పైచేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్ లో 66.20 శాతం మంది విద్యార్థులు పాస్ కాగా.. 77.31 శాతంతో మేడ్చల్ అగ్రస్థానం సొంతం చేసుకుంది. ఫస్టియర్ ఫలితాల్లోనూ రాజన్న సిరిసిల్ల జిల్లా 49.05 శాతంతో చివరి స్థానానికి పరిమితమైంది. ఏయే జిల్లాల్లో ఎంత మంది బాలురు, బాలికలు పరీక్ష రాసి పాసయ్యారు పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. కాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 77.31 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడ బాలికలు (82.47%) బాలుర కంటే మెరుగైన ఫలితాలు సాధించారు. కాగా రంగారెడ్డి జిల్లా 76.38 శాతంతో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా 73.04 శాతంతో మూడో స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్య పరిచింది. బాలికలు 78.72 శాతం పాస్ కాగా, బాలురు 66.72 శాతం మంది పాసయ్యారు. ఖమ్మం జిల్లా 72.06 శాతం ఉత్తీర్ణతతో నాలుగో స్థానంలో నిలిచింది. ములుగు జిల్లా 71.31 శాతంతో ఐదో స్థానాన్ని దక్కించుకుంది. ఇక్కడ బాలికల ఉత్తీర్ణత ఏకంగా 82.03 శాతంగా నమోదైంది. ఒకవేళ బాలురు మెరుగైన ఫలితాలు సాధించి ఉంటే ఏజెన్సీ జిల్లా టాప్ 2లో చేరేది. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేవలం 49.05 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే చివరి స్థానంలో నిలిచింది. ముఖ్యంగా ఇక్కడ బాలుర ఉత్తీర్ణత చాలా తక్కువగా (28.03%) ఉంది. మహబూబాబాద్ జిల్లా 49.11 శాతం ఉత్తీర్ణతతో చివరి నుండి రెండో స్థానంలో ఉంది.



# జులై 3 నుంచి అమర్‌నాథ్‌యాత్ర

### ఆగస్టు 28న ముగింపు
### షెడ్యూల్‌ను ప్రకటించిన జమ్ముకశ్మీర్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ, ఏప్రిల్12:**

ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభం కానుంది. 57 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 28న రక్షాబంధన్ పర్వదినం రోజున ముగుస్తుంది. పవిత్ర అమర్‌నాథ్ యాత్ర 2026 షెడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వివరాలను పంచుకుంది. షెడ్యూల్ ప్రకారం యాత్ర ప్రారంభానికి ముందు జూన్ 29న జ్యేష్ఠ పూర్ణిమ సందర్భంగా శివుని ఆశీస్సులు కోరుతూ 'ప్రథమ పూజ' నిర్వహిస్తారు. యాత్ర కోసం ఈ నెల 15 నుంచి అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న జమ్మూకశ్మీర్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్‌బీఐ, యస్ బ్యాంక్‌లకు చెందిన 554 బ్రాంచుల ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతుల్లో భక్తులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. దక్షిణ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న హిమాలయ గుహలో ఈ పుణ్యక్షేత్రం ఉంది. ఇక్కడ సహజసిద్ధంగా ఏర్పడే మంచు లింగాన్ని శివుని స్వరూపంగా భక్తులు విశ్వసిస్తారు.